తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

బుధవారం
12 నవంబర్ 2025

పేజీలు : 08





# శాయంపేటలో పోడు భూముల కుంభకోణం

- 22 మంది అరెస్టు
- డీసీపీ అంకిత్ కుమార్ వెల్లడి

హనుమకొండ ప్రతినిధి నవంబర్ 11 (జనంసాక్షి) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిని 12 మంది నకిలీ రైతుల పేర్లతో కాజేస్తున్న 22 మంది ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.07 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ఇద్దరు వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఉన్నారని డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు.

వార్త మెయిన్ 7లో

# మహోన్నత వ్యక్తి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా
- వరంగల్ లో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు




వరంగల్ ప్రతినిధి, నవంబర్ 11 (జనంసాక్షి): మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశంలోని మహోన్నత వ్యక్తిగా కీర్తింపబడ్డాడని ఆయన దేశానికి విద్యాశాఖ మంత్రిగా పనిచేసినారని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. 137వ జయంతి ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మైనారిటి వెల్ఫేర్ డే మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వారి జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి జడ్పీ సీఈవో మరియు డిఆర్డిఏ ఇన్చార్జి పి డి రామ్ రెడ్డి గారు తో పాటు వివిధ జిల్లా అధికారులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడమైనది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, భారత దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా పని చేశారు. వారు మక్కా లో జన్మించారని వారి జన్మస్థలం మక్కా లో జన్మించడం లోనే వారు మహోన్నతమైన వ్యక్తి గా కీర్తింపబడ్డారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు.ఆయన చేసిన సేవలకు భారత రత్న ఆవార్డును గ్రహీతగా పేరుగాంచి ఉండని, అతని సేవలను గుర్తించి భారతదేశ చరిత్రలో తన జ్ఞానం, కార్యాచరణ, విశ్వాసం, సంకల్పం మరియు త్యాగంతో ఒక ప్రకాశవంతమైన అధ్యాయాన్ని లిఖించిన వ్యక్తి గురించి ఈ రోజు మీ ముందు చర్చించడం నాకు గౌరవంగా ఉందని తెలియ చేసారు. అలాగే మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జీవితాన్ని అందరు అతని ఆశయాలను ఆదర్శంగా తెసుకోవాలని మరియు అమలు చేయాలని తెలియపరుచారు. ఆయన విద్యను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవడానికి కృషి చేశారు. ఆయన నాయకత్వంలోనే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రముఖ విద్యాసంస్థలు స్థాపించబడ్డాయి అని తెలియచేసినారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ వారు భారత దేశ అభివృద్ధికి వెలలేని మిగతా 9లో..

# విశిష్ట సేవలు అందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి , నవంబర్ 11, (జనంసాక్షి) భారత తొలి విద్యాశాఖ మంత్రిగా వినూత్న సంస్కరణలతో విద్యా రంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని, భారత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆజాద్ హయాంలో విశ్వవిద్యాలయాలు ఏర్పాటు అయ్యాయని, బాలిక విద్యను ప్రోత్సహించారని తెలిపారు. చదువు ప్రాముఖ్యతను తెలుపుతూ తన రచనల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయాలి

- బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ మైదం రవి

ఆత్మకూరు, నవంబర్ 11 (జనం సాక్షి): 42 శాతం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూలో చేర్చాలిమైనార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ కాజా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు వైఫల్య మోసాలపై 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ ఆక్రోశ సభ ఈనెల 15 తారీఖు నాడు కామారెడ్డి జిల్లా లో నిర్వహించడం జరుగుతుందని ఆ సభను విజయవంతం చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ మైదం రవి పిలుపునిచ్చారు. ఆత్మకూర్ మండల అధ్యక్షులు బాగాజీ రజనీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆక్రోశ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మైదం రవి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి లో ఇచ్చిన హామీలు, 42% బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. బీసీ మిగతా 9లో..

## జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా సాయి భోజన్



**బెల్లంపల్లి, నవంబర్ 11, (జనంసాక్షి)**జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యదాతలు గుండారపు చక్రపాణి లలిత, వేణువంక సుమన్ శ్రీవిద్య, గొల్లపల్లి రమణ రాజన్న, కట్ల అశోక్, సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, బండి రాజేశం, ఆరేపల్లి నందు, ఆరెల్లి కుమార్, దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, మొరం సరఫరా చేయాలి



**పరకాల, నవంబర్ 11 (జనం సాక్షి):**ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లుకు పరకాలలో మొరం, ఇసుక అందక లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను వెంటనే పరిష్కరిం చాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు. కళ్యాణ్ డిమాండ్ చేశారు .మంగళవారం రోజున పరకాల లోని ఇందిరమ్మ ఇండ్లను సిపిఎం పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు వస్తాయని సొంతింటి ఆశతో ఉన్న ఇండ్లు తీసివేసి అప్పులు చేసి నిర్మాణం చేస్తుంటే పరకాల ప్రాంతంలో ఇసుక, మొరం అందక ఇండ్ల నిర్మాణం మధ్యలోనే నిర్మాణం ఆగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల పక్క నియోజకవర్గంలో ఇసుక మొరం సబ్సిడీతో కావలసినంత ఇందిరమ్మ ఇండ్లకు అందిస్తుంటే పరకాలలో మాత్రం ఈ దుస్థితి నెలకొనడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారులు ఎమ్మెల్యే తక్షణమే జోక్యం చేసుకొని పరకాల ప్రాంతంలోని ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక మొరం తక్కువ రేటుకు ఇప్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మడికొండ హేమంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత: ఎల్కతుర్తి సీఐ



**భీమదేవరపల్లి(ఎల్కతుర్తి) నవంబర్ 11(జనం సాక్షి)** రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ పేర్కొన్నారు. మంగళవారంహనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డిబిఎల్ కంపెనీకి చెందిన టిప్పర్ డ్రైవర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టే లక్ష్యంతో సీఐ పులి రమేష్,ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొని డ్రైవర్లకు మార్గదర్శక సూచనలు ఇచ్చారు. ఇటీవల భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో డ్రైవర్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ మాట్లాడుతూ, వాహనాలు నడుపుతున్నప్పుడు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అధిక వేగం,ఓ వర్లోడింగ్ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. వాహనాలను మితమైన వేగంతో నడపాలని భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని సూచించారు.రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సకాలంలో రుణాలు చెల్లిస్తే రుణభారం తగ్గుతుంది



**నేరడిగొండ నవంబర్11(జనంసాక్షి):**రైతులు తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించి ఆర్థిక స్థిరత్వానికి పంట ఉత్పత్తి అభివృద్ధి మీ దోహదం చేస్తుందని డిజిబి బ్యాంకు మేనేజర్ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని బోరింగాం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు క్రాప్ లోన్ రెన్వెల్ లై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్ దీక్షిత్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమ రుణాలను రెన్వెల్ చేసుకోని రైతులు వెంటనే బ్యాంకును సంప్రదించి రుణాలను పునరుద్ధరించుకోవాల నిసూచిం చారు.సకాలంలో రెన్వెల్ చేసుకోవడం వల్ల రైతులకు వడ్డీ భారం తగ్గుతుందని,సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాలను రెన్వెల్ చేసిన వారికి ప్రభుత్వం 3 శాతం వడ్డీ రాయితీ రిఫండ్ అందజేస్తుందని తెలిపారు.రుణం తీసుకున్న సంవత్సరం లోపు నెలలోనే ముందుగా బ్యాంకును సంప్రదించి రెన్వెల్ ప్రక్రియ పూర్తి చేస్తే,భవిష్యత్తులో రుణ సౌకర్యాలు నిరంతరంగా అందుబాటులో ఉంటాయని వివరించారు.ఆలస్యం చేస్తే వడ్డీ భారం పెరగడమే కాకుండా రుణ సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది రైతులకు బాకీ వివరాలు, రుణ చెల్లింపు విధానం,వడ్డీ రాయితీ పథకాలపై అవగాహన కల్పించారు. రుణాలను సకాలంలో రెన్వెల్ చేసుకోవడం రైతుల ఆర్థిక స్థిరత్వానికి, పంట ఉత్పత్తి అభివృద్ధికి దోహదం చేస్తుందని వారు పేర్కొన్నారు.రైతులు బ్యాంకు అధికారుల సూచనలను మెచ్చుకుని, ఇకపై ప్రతి సంవత్సరం తమ రుణాలను సకాలంలో రెన్వెల్ చేసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది విజిత్ కుమార్, సాయి పవన్, సర్వేశ్ కుమార్, ప్రతాప్, అలాగే ఐకేపీ సిబ్బంది రవి కుమార్ పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకై కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## డీసీపీ ఎగ్గడి భాస్కర్



**రామకృష్ణాపూర్, నవంబర్ 11(జనం సాక్షి):** నేరాలను నియంత్రి ంచడమే తమ లక్ష్యమని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ అన్నారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్ లో పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నామని, ఎవరైనా గంజాయి విక్రయించిన లేదా వినియోగించిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడంతో పాటు బెల్ట్ షాపు, గుడుంబా విక్రయదారుల ఇండ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యంను స్వాధీనపరుచున్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్సై రాజశేఖర్, సర్కిల్ పరిధిలోని ఎస్సై లు, ఏఎస్సై లు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 11 (జనం సాక్షి):**కేంద్ర హోం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో, మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసింది. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్, గారి ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించబడుతున్నాయి.ఈ నేపథ్యంలో మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, జిల్లా కేంద్రంలోని రద్దీ ప్రాంతాలైన రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ మరియు నెహ్రూ సెంటర్ పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్ బృందం సహకారంతో విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి" అని విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, టౌన్ ఎస్ఐ అలీం, బాంబ్ స్క్వాడ్ సభ్యులు పీసీలు డాగ్ హ్యాండ్లర్‌లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కుల సాధనకై ఛలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ

**భీమదేవరపల్లి నవంబర్ 11(జనం సాక్షి)** రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం నవంబర్ 26న ఢిల్లీలో జరగనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇన్‌ఛార్జ్ వెన్నరాజు ఆవిష్కరించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు అంబేద్కర్ కూడలిలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు జోడుమంతల వెంకటస్వామి, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆరే కిషోర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వెన్నరాజు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం 77 సంవత్సరాలైనా దళితులపై దాడులు, హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతున్నాయన్నారు. సుప్రీం కోర్టు సీజేగా ఉన్న గావాయ్‌పై జరిగిన దాడి దేశంలోని దళితుల పరిస్థితిని ప్రతిబింబిస్తోందని అన్నారు.మాల మహార్ అనుబంధ కులాల ఐక్యతకై జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో భద్రాచలం%–%హైదరాబాద్ మధ్య చేపట్టిన పాదయాత్రతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు.
నవంబర్ 25, 26 తేదీల్లో ఢిల్లీలో జరిగే నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జోడుమంతల వెంకటస్వామి,ఆరే కిషోర్ సిద్దమల్ల రాజమౌళి,చీట్కూరి అనిల్,జాల శ్రీనివాస్,చీట్కూరి రామచంద్రం,ముజ్జిక సంపత్,మ్యాదరి సదయ్య,తంపుల మహేందర్,సుతారి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు తెస్తే కొర్రీ.. వ్యాపారి తెస్తే ఓకే

## పత్తి కొనుగోళ్లలో మాయాజాలం

### చింతల రజనీకాంత్



**చిట్యాల, నవంబర్ 11( జనం సాక్షి) :** కొనుగోలు కేంద్రాలకు రైతులు నేరుగా తీసుకొచ్చిన పత్తిని తేమ, నాణ్యత పేరుతో కొర్రీలు పెట్టి అధికారులు తిరస్కరిస్తున్నారని.. అదే పత్తిని రైతుల పేరుతో వ్యాపారులు తీసుకెళ్తే మాత్రం కండ్లకు అద్దుకుని కొనుగోలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పత్తి రైతుల సంఘం కో కన్వీనర్ చింతల రజనీకాంత్ అన్నారు. మంగళవారం చిట్యాల మండల పరిధిలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలైన పత్తి మిల్లులను సందర్శించారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని బాధిత రైతుల పిలుపుమేరకు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ ..నిబంధనల ప్రకారం 12% తేమ ఉంటేనే పత్తి కొనుగోలు చేస్తామని సీసీఐ అధికారులు రైతులతో తెగేసి చెప్తున్నారనీ.. అదే పత్తిని రైతుల పేర్లతో వ్యాపారులు తీసుకెళ్తే మాత్రం ఎలాంటి కొర్రీలు పెట్టడం లేదన్నారు. సీసీఐ కొనుగోలుదారులు ఎకరాన 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసేది కాగా ఇప్పుడు 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం బాధాకరమన్నారు. క్వింటాకు 6 నుండి 12 కిలోల పత్తిని కోత పెట్టడం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు కుమ్మక్కై పత్తి రైతులను నిండా ముంచుతున్నారన్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో పత్తి దెబ్బతిన్నదని, నిబంధనల ప్రకారం తేమ, నాణ్యత రావడం గగనంగా మారిందన్నారు. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సడలింపులు ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు ససేమిరా అంటున్నదన్నారు. రైతులు తమ పత్తిని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే.. తేమ 12% కన్నా ఎక్కువగా ఉన్నదని, రంగు మారిందని, గింజ పొడవు లేదంటూ నానా రకాల కొర్రీలు పెడుతూ.. దానిని తీసుకొనేందుకు నిరాకరిస్తున్నారన్నారు. దీంతో రైతులు సీసీఐ నిబంధనలతో వేగలేక.. పత్తిని అలాగే ఉంచుకోలేక ప్రైవేటు వ్యాపారులకు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులు తీసుకొచ్చిన పత్తిని కొర్రీలు పెట్టకుండా నేరుగా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలన్నారు. లేనియెడల తెలంగాణ పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

# ఆరోగ్య సూత్రాలను పాటించాలి

## క్రీడలు హాబీ గా మారాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ ప్రతినిధి,అక్టోబర్ 11(జనంసాక్షి):** మహాత్మా జ్యోతి బాపూలే రఘునాథ్ పల్లి బాలికల పాఠశాల కరుణపురం %జీవీజీ% ప్రాంగణం లో ప్రారంభం అయినా ఏరెస్ట్ వైల్ స్పోర్ట్స్ మీట్ 2025 – 26 ప్రారంభ సభకి ముఖ్య అతిథిగా లికలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌లి హాజరయ్యారు. ఈ సందర్బంగా విద్యార్థుల ను ఉద్దేశించి లికలెక్టర్‌లి మాట్లాడుతూ.... ప్రభుత్వం మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నదని...... అమ్మాయి లు బాగా తిని... మంచిగా చదవలన్నారు. గత పదవ తరగతి పరీక్షలలో అమ్మాయిలే ఎక్కువ మార్క్ లు సాధించారన్నారు. ఉన్నతమైన విద్య... కేరిర్ లో మంచిగా సెటిల్ అయ్యేందుకు దోహద పడుతుందన్నారు. విద్యార్థులు.... ఆరోగ్యసూత్రాలు పాటించాలని... మానసిక ఆరోగ్యానికి ఆటలు ఆడాలన్నారు. శారీరకం గా దృడం గా ఉండాలని... క్రీడలు ఒక హాబీ ల మారాలన్నారు. క్రీడాల్లో రాణించే వారికి సమాజం లో మంచి గుర్తింపు ఉంటుందని... క్రీడలు మానసిక ఉల్లాసాన్నే కాదు మంచి కేరిర్ కి గొప్ప అవకాశాలుగా మారుతాయన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కోసం రూపొందించిన దిక్సూచి కార్యక్రమంలో ఆటలకు కూడా ప్రాధాన్యత కల్పించామని... దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే హెల్త్ కార్డు లను కూడా ఇచ్చామని... ఇందులో భాగం గా మెడికల్ అధికారులు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం అన్ని పరీక్షలు చేస్తారన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ కి 18 పాఠశాలల, కళాశాలల నుండి 800 మంది విద్యార్థులు 3 రోజుల పాటు వివిధ ఆటల లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి %RCO% రాజకుమార్, %DCO, mjp% ప్రిన్సిపాల్స్, స్టేషన్ ఘనపూర్ %MEO% పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వంశీ

**మహా ముత్తారం నవంబర్ 11( జనం సాక్షి)** నూతన గ్రామ కమిటీ ఎన్నిక చేశారు.(రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు %యూజజ% ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్, మండల అధ్యక్షుడు జాటోత్, వంశి రాజ్ ఆధ్వర్యంలో, మండలంలోని యామాన్ పల్లి గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కమిటీలో అధ్యక్షులు రత్నం చంద్రమౌళి,ఉపాధ్యక్షులు రత్నం, రామచంద్రు,పంగ రమేష్, ప్రధాన కార్యదర్శి కలవచర్ల తిరుపతి,కార్యదర్శి కొండ గొర్ల రజనీకాంత్,కోశాధికారి అట్టెం రాజబాబు,అధికార ప్రతినిధి కొండ గొర్ల అరుణ్,ప్రచార కమిటీ కన్వీనర్ కొయ్యల రాకేష్, లను అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. కార్యక్రమంలో మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రత్నం సుభద్రా, సడవలి, మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రామోజీ, గ్రామ శాఖ అధ్యక్షులు అట్టెం వెంకటయ్య, సీనియర్ నాయకులు, జాడి రాజయ్య, రమణాకర్, అట్టెం శ్రీనివాస్, రత్నం రాజ సమయ్య, చింతల పోచమల్లు, బౌతు రాజయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు, హట్కర్ రాకేష్, కలవచర్ల రజాకర్, మారుపాక రాజేంద్రప్రసాద్, కొండ గొర్ల శేఖర్, మంతెన వెంకటేష్, అట్టెం వినోద్, అట్టెం రాజు, దుర్గం ప్రవీణ్, దుర్గం రాజమల్లు, గోడిగ ప్రశాంత్, కలవచర్ల దేవేందర్, రత్నం రాజు, తలారి రాజేందర్, కొండ గొర్ల, వరుణ్,నాగుల హేమంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా కోశాధికారిగా అన్నబోయిన రాజు



**బచ్చన్నపేట నవంబర్ 11 ( జనం సాక్షి):** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) జనగామ జిల్లా కోశాధికారిగా అన్నేబోయిన రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో నాలుగవ మహాసభలు నవంబర్ 7వ తేదీన జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగాయి. ఈ మహాసభలలో సిఐటియు జిల్లా కోశాధికారిగా అన్న బోయిన రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ఉద్యమాలు నిర్వహిస్తున్న సందర్భంగా నాపై నమ్మకాన్ని ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అసంఘటిత రంగ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తానని వారు అన్నారు

## సంఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి

### వేముల మహేందర్ గౌడ్



**చిట్యాల, నవంబర్ 11( జనం సాక్షి):** ఢిల్లీలో జరిగిన బాంబు దాడి తనను కలిచివేసిందని బీసీ సంక్షేమ సంఘం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాడిలో మరణించిన వాళ్లకు సంతాపం తెలియజేస్తూ..బాధితుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని, ఇలాంటి దాడు లకు పాల్పడిన దోషులను ఎట్టి పరిస్థితుల్లోను వదిలిపెట్టొద్దని, వారిని కఠినంగా శిక్షించాలన్నారు. దాడిపై సమగ్ర దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు మహేందర్ గౌడ్ తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



**చిట్యాల, నవంబర్ 11( జనం సాక్షి):**వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం పోలీస్ స్టేషన్ ను డిఎస్పి సంపత్ రావు తనిఖీ చేశారు. డిఎస్పికి ఎస్సై పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ..ప్రస్తుతం జరిగే కొత్త రకం నేరాలు, ముఖ్యంగా సైబర్ నేరాలపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఆధునిక దర్యాప్తు పద్ధతులను అవలంభించాలి,అని నొక్కి చెప్పారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంగా మెదలాలి. ప్రతి ఫిర్యాదుదారుడి పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే విధంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి,అని సూచించారు.విధి నిర్వహణలో ఎల్లప్పుడూ కచ్చితమైన క్రమశిక్షణ, అంకితభావం పాటించాలని ఆదేశించారు.చివరగా, పోలీస్ స్టేషన్ మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా పనిచేయడానికి అవసరమైన అన్ని మద్దతు, సహకారాన్ని అందిస్తామని డీఎస్పీ సంపత్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్ ఐ శ్రవణ్ కుమార్, హేమలత, సురేందర్, లాల్ సింగ్, నాగరాజు,స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన చల్లా సుధీర్ రెడ్డి

**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 11 ( జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండ గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం నోముల పుల్లారెడ్డి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి మంగళవారం రోజున మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడికుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థికసాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిఏసీఎస్ చైర్మన్ దుదిపాల నరేందర్ రెడ్డి, శివాల య చైర్మన్ బేతి రత్నాకర్ రెడ్డి , బూసిరెడ్డి మల్లారెడ్డి , బేతి రామచంద్రారెడ్డి , చల్లా అశోక్ రెడ్డి,చల్ల నరసింహా రెడ్డి ,చల్ల సంపత్ రెడ్డి , కారింగుల సత్తిరెడ్డి, కుల పెద్ద లు,తదితరులు పాల్గొన్నారు.



## రహీమ మహమ్మద్‌కు ఇంటర్నేషనల్ ఐకాన్ బెస్ట్ సింగర్ అవార్డు



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 11 (జనం సాక్షి)**భాషా సంస్కృతిక శాఖ సౌజన్యం తో జీసిఎస్ వల్లూరి ఫౌండేషన్ సంస్థ చైర్మెన్ శ్రీనివాస్ రాజు మరియు ప్రగతి ఫౌండేషన్ సంస్థ వారు నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సామాజిక సేవ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న సమాజ సేవకులకు.కవులకు. కళాకారులకు ఘనంగా సన్మానం సత్కారం చేయడం జరిగింది.అందులో భాగంగా హన్మకొండ జిల్లా నుండి రహిమ మహమ్మద్ ను కూడా ఎంపిక చేసి ఇంటర్నేషనల్ ఐకాన్ బెస్ట్ సింగర్ అవార్డు – 2025 తో పాటు ఘనంగా సన్మానం సత్కారం చేశారు .మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు రాజ్యసభ సభ్యుడు బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది.ఈ అవార్డు కి ఎంపిక చేసిన సంస్థ వారికి ఈ సందర్భంగా రహీమా మహమ్మద్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 11 (జనం సాక్షి )** :హనుమకొండ జిల్లా కలె క్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ విద్యా దినోత్స వం, స్వాతంత్ర్య సమరయో ధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ మైనారిటీ సంక్షేమ అధికారి కె.ఏ. గౌస్ హైదర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతులకు మొక్కజొన్న విత్తనాల పంపిణీ




**జనగామ ప్రతినిధి,అక్టోబర్ 11(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న సాగును ప్రోత్సహించడం, మరియు దాని వినియోగాన్ని ఆహార ధాన్యాల నుండి బయో–ఇంధనం వరకు విస్తరించే లక్ష్యంతో, జనగాం జిల్లా, జఫర్‌గఢ్ మండలం, హిమ్మత్ నగర్ గ్రామంలో రైతులకు %Advanta%-741 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను పంపిణీ చేశారు. ఈ రైతు ప్రయోజన కార్యక్రమం అడ్వాంటే కంపెనీ వారి క్యాచ్‌మెంట్ ఏరియా ప్రాజెక్ట్‌లో భాగంగా,తెలంగాణ రాష్ట్ర రైతు విజ్ఞాన కేంద్రం (%TRVK%), భువనగిరి భారత వ్యవసాయ పరిశోధనా మండలి (%ICAR) -% భారత మొక్కజొన్న పరిశోధనా సంస్థ (%IIMR%), రాజేంద్రనగర్, హైదరాబాద్ సహకారంతో నిర్వహించబడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా, మొత్తం 40 మంది రైతులను ఎంపిక చేసి, వారికి అడ్వంటా బహుళ జాతి సంస్థ నుండి విడుదలైన సింగిల్ క్రాస్ %PAC%-741 మొక్కజొన్న విత్తనాలను అందించారు. ఈ విత్తనాల పంపిణీ ద్వారా ప్రాంతంలో మొక్కజొన్న దిగుబడి, నాణ్యతను పెంచడమే కాకుండా, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంఈ సందర్భంగా కేంద్ర మొక్కజొన్న పరిశోధనా సంస్థ, వింటర్ నర్సరీ విభాగాధికారి డా. సునీల్ గారు కీలకమైన అంశాన్ని ప్రస్తావించారు. రాబోయే కాలంలో మొక్కజొన్న కేవలం పశువుల దాణా, ఆహార ధాన్యాల పంటగానే కాకుండా, దేశీయ అవసరాల మేరకు బయో–ఇంధనం ఉత్పత్తికి కూడా విస్తరించాలన్నది కేంద్ర మొక్కజొన్న పరిశోధనా సంస్థ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఆయన తెలిపారు. డాక్టర్ డి.శ్రీలత , తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త, మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించడానికి ఈ అధునాతన విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .నాణ్యత పెంపుతో పాటు, మొక్కజొన్న భవిష్యత్తు అవసరాలకు ఎలా ఉపయోగ పడుతుందో వివరించి, రైతులకు అవగాహన కల్పించారు. అడ్వాంటే కంపెనీ ప్రతినిధులైన శ్రీ టి. నాగరాజా (%RM - TDFC%), శ్రీ సంగా అరుణ్ (%ఏఐ%- మేనేజర్), మరియు శ్రీ జి. ప్రవీణ్ గౌడ్ (%టూవీ%, వరంగల్) విత్తనం యొక్క సాంకేతిక లక్షణాలు మరియు సాగులో పాటించవలసిన మెళకువలను వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

### నేషనల్ ఎడ్యుకేషన్ డే

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి,నవంబర్ 11(జనంసాక్షి).** స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి, "నేషినల్ ఎడ్యుకేషన్ డే", "మైనారిటీ వెల్ఫేర్ డే" 11%వ% నవంబర్ ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో జయంతి ఉత్సవ సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహనుభావుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సర్దార్ సింగ్, డి ఎం రాంపతి, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, సలీం, రవీందర్, కలెక్టరేట్ ఆవరణం లోని కార్యాలయాల సిబ్బంది, సంబంధిత శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహా రుద్ర యాగం విజయవంతం చేయాలి

### ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు

**పరకాల, నవంబర్ 11 (జనం సాక్షి):**పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 17న (సోమవారం) జరగనున్న మహా రుద్ర యాగాన్ని ప్రజల అందరి సహకారంతో విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, యాగ కమిటీ చైర్మన్ ఎర్ర లక్ష్మన్న పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం మంచినీరు, టాయిలెట్లు, అన్నదానం వంటి అన్ని వసతులు కల్పించామన్నారు. కనివిని ఎరుగని రీతిలో జరుగుతున్న ఈ మహా రుద్ర యాగాన్ని భక్తులు వీక్షించి దైవానుగ్రహం పొందాలని కోరారు.మహా రుద్ర యాగశాల నిర్మాణ పనులను పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ, సీఐ వి. క్రాంతికుమార్, అగ్నిమాపక శాఖ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజన్‌ను ట్రయల్ రన్ చేసి సదుపాయాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రుద్రయాగ కమిటీ కన్వీనర్ గందె రవి, కోశాధికారి భద్రయ్య, కో కన్వీనర్ ఆముదాలపెల్లి అశోక్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, చిట్టి రెడ్డి వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్స్, పాన్ షాప్ యజమానులకు పోలీసుల కౌన్సిలింగ్

**వరంగల్ ఈస్ట్, నవంబర్ 11 (జనం సాక్షి)**మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తుగా ఎటువంటి గొడవలు జరగకుండా బిర్యాని హెూటల్స్,పాన్ షాప్స్ నడిపిస్తున వారిని ఎమ్మార్వోకు బైండ్ ఓవర్ చేసిన మిల్స్ కాలనీ పోలీసులు. అంతకు ముందుకు వారికి ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ కౌన్సిలింగ్ ఇచ్చారు.నిత్యం గొడవలకు కారణం అవుతూ లేదా అర్ధరాత్రి సమయంలో షాప్స్ ల వద్ద ఏదైనా గొడవలు జరిగినా కూడా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ రమేష్ హెచ్చరించారు.



# కబడ్డీ శిక్షణ శిభిరాన్ని ప్రారంభించిన జిఎం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):**వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి కబడ్డీ జట్టు క్రీడాకారులకు ప్రగతి స్టేడియంలో నిర్వహిస్తున్నశిక్షణ శిభిరాన్ని ఏరియా సింగరేణి జిఎం మునిగంటి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలోని ఉద్యోగులు తమ విధులతో పాటు క్రీడా రంగంలోనూ ప్రతిభ కనబరుస్తూ సంస్థ తరపున కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపికవడం గర్వకారణం అని అన్నారు.శిక్షణ శిబిరం క్రీడాకారులకు మరిన్ని నైపుణ్యాలను నేర్చుకునే అద్భుత అవకాశంగా ఉపయోగపడుతుందని,కోచ్ సూచనల మేరకు సమగ్రమైన సాదన చేసి కోల్ ఇండియా కబడ్డీ పోటీలలో సింగరేణి జట్టు విజయం సాదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమురయ్య,డీజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్,స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ పాల్ సృజన్,స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్.నర్సయ్య,జనరల్ కెప్టెన్ ఎం.శ్రీనివాస్ గారు,ఇండోర్ కెప్టెన్ తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుకు ప్రోత్సాహం




## జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల అధికారిణి అనిత

**బెల్లంపల్లి, నవంబర్ 11, (జనంసాక్షి)**జిల్లాలో కూరగాయల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా ఉద్యావన, పట్టు పరిశ్రమల అధికారిణి అనిత తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద కూరగాయలు పందిళ్లపై సాగు చేయుటకు శాశ్వత పందిళ్ల పథకం అమలు చేయబడుతుందన్నారు. ఇది ఉత్పత్తులను కలుషితం కాకుండా కాపాడుతుందని వివరించారు. సూర్యరశ్మి, వాయుప్రసరణకు గురికావడాన్ని పెంచుతుందని, తద్వారా పూల మొగ్గల సంఖ్య పెరుగుతుందన్నారు. చివరికీ అధిక పరిమాణం, నాణ్యతతో కూడిన మరింత ఫలాలు లభిస్తాయన్నారు. పది అడుగుల ఎత్తు, 20-25 సెంటీమీటర్ల చుట్టుకొలత కలిగిన సిమెంట్ స్తంభాలు లేదా రాతి స్తంభాలను ఉపయోగించి ఈ పండల్ ఏర్పాటు చేయబడిందన్నారు. స్తంభాలను నిలబెట్టడానికి 30 ఐ 45 సెంటీమీటర్ల గుంటలను 18 %ఇ% 15 అడుగుల దూరంలో తవ్వాలన్నారు. సాగు కోసం ఒక ఎకరం పండల్ ఏర్పాటుకు సుమారు 185 స్తంభాలు అవసరం ఉంటుందన్నారు. 1.5 నుండి 2.0 అడుగుల స్తంభాన్ని పిట్ లోపల ఉంచి మట్టి/కాంక్రీటు మిశ్రమంతో కప్పాలన్నారు. మిగిలిన 8- 8.5 అడుగుల స్తంభం భూమికి పైన ఉంటుందని, దానిపై జిఐ వైర్ నెట్టింగ్ చేయబడుతుందన్నారు. పందిరి విదానంతో తీగ జాతి కూరగాయల సాగు చేపట్టుట వలన ఉపయోగాలు ఉన్నాయన్నారు. తీగలు పందిరి పైకి పాకి కాయలు వేలాడడం వలన కాయల పరిమాణం పెరిగి వంకర్లు తిరగకుండా నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. కాయలు నేలకు తగలక పోవడం వలన చీడ పీడలు ఆశించే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. గాలి, సూర్యరశ్మి సమపాళ్ళలో అందడం వలన అధిక దిగుబడి వస్తుందన్నారు. కాయలు తెంపడానికి అనుకూలంగా ఉండి కోత అనంతర నష్టం తక్కువగా ఉంటుందని వివరించారు. వేసవి కాలములో తీగజాతి కూరగాయలు నీడను అందించి కొత్తిమీర, ఇతర ఆకు కూరల సాగుకు అనుకూలంగా ఉండి అధిక రాబడి వస్తుందన్నారు. డ్రిప్, మల్చింగ్ వేసుకోవడం వలన కలుపు కూడా తక్కువ వస్తుందన్నారు. శాశ్వత పందిరి నిర్మించుకొనుటకు అయ్యే ఖర్చుల్లో మొత్తంగా ఒక లక్షా ఎనిమిది వేల ఎనిమిది వందల రూపాయలు ఖర్చు అవుతుందని, కాగా యూనిట్ ధర ఒక లక్ష ఉండటంతో మిగతా ఖర్చు రైతు భరించుకోవాల్సి వస్తుందని ఆమె వివరించారు.

# స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన కాళోజి వాకర్స్ అసోసియేషన్ గుడ్ ఫ్రెండ్స్




**గంగారం నవంబర్ 11 (జనం సాక్షి)**కేజీబీవీ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మరియు జడ్.పి.హెచ్.స్ కోమాట్లగూడెం లోని విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్య ద్వారానే అసమానతలు తొలగుతాయని, స్వతంత్ర భావాలు ఏర్పడుతాయిని స్త్రీలకు విద్య అత్యంత ఆవశ్యకమని ప్రతి ఒక్కరూ విద్య పట్ల ఆసక్తి తో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగ పడాలని అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కేజీబీవీలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. మహబూబాబాద్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు మైస శ్రీనివాసులు మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులు వినడం, చూడడం, రాయడం, మాట్లాడడం చేస్తే ప్రతి విద్యార్థి తప్పకుండ విషయ పరిజ్ఞానము పొందుతారని అన్నారు. గంగారాం, కొత్తగూడ మండల విద్యాధికారులు మాట్లాడుతూ కాళోజి వాకర్స్ పంపిణి చేసిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ను చదివి మంచి యోగ్యతతో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులను కోరారు. గత సంవత్సరం మరియు ఈ విద్యా సంవత్సరం కూడా స్టడీ మెటీరియల్ పంపిణి చేసిన వాకర్స్ కు అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం లో మేడ వెంకటేశ్వర్లు, బూర్ల ప్రభాకర్, మూడు మోహన్, కుంజ రాంబాబు, భానోత్ కిషన్, పెనుక లక్ష్మణ్, తోడేటి వెంకన్న, వట్టం శంకర్, గుగులోత్ దేవుసింగ్,వాసం నాగేశ్వర్ రావు,కేజీబీవీ ప్రత్యేక అధికారినులు వంక సుజాత,సౌమ్య, బుర్కా చిన వెంకటయ్య, పెనుక వీరాస్వామి, శ్రీకళ, మల్లెల సాంబయ్య, ఇతర ఉపాధ్యా యిను లు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



**నడికూడ, నవంబర్ 11 (జనం సాక్షి):**హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని పులిగిల్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల లో భారత స్వాతంత్ర్య సమర యోధుడు, తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలప్రధానోపాధ్యాయుడు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం అనంతరం మొదటి విద్యా మంత్రిగా పనిచేసి దేశంలో విద్య కోసం బలమైన పునాదులు వేశారని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం మౌలానా సేవలను గుర్తించి భారతరత్న బిరుదుతో గౌరవించిం దని తెలిపారు.స్వాతంత్ర్య భారతదేశంలో తొలి విద్యాశాఖ మంత్రిగా, దేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేశారనీ, దేశంలో విద్యాభివృద్ధికి వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉమా, కవిత, ప్రదీప్ ,రాజేష్ ,రమేష్ పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



**ఖానాపూర్ నవంబర్ 11 (జనం సాక్షి)**పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడారు. మౌలానా ఆజాద్ భారత విద్యా వ్యవస్థకు పునాది వేసిన మహనీయుడని విద్యారంగంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిన దూరదృష్టి గల నాయకుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు షౌకత్ పాషా, జమా మస్జిద్ అధ్యక్షులు జహీర్ అహ్మద్, నాయకులు ముషీర్, జంగిలి శంకర్, గంగాధర్, గంగ నర్సయ్యజన్నారపు శంకర్, శ్యామ్, యునుస్, భూక్య గోవింద్, రవి, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 11 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధ న పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ రాజశేఖర్,మహేష్, కృష్ణ ఆలయ ధర్మకర్తలమండలిసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

## పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్



**మంగపేట నవంబర్ 11(జనంసాక్షి)**రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి అని ది రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ అన్నారు. మంగళవారం ఆయన తిమ్మంపేట, చెరుపల్లి కొత్తపేట, బాలన్నగూడెం, కత్తిగూడెం, రాజుపేట, రామచంద్రునిపేట, వాగొడ్డుగూడెం లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈఓ అల్లి గౌరమ్మ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏ గ్రేడు రకానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 మద్దతు ధరతో విక్రయించడం ద్వారా సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా అందుతుందని వారన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ , డైరెక్టర్లు కోడెం బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, రైతులు పూజారి సురేందర్, ఆక దామోదర్, శానం నరేందర్, యాగ్గడి అర్జున్, చిల్కమరి శ్రీనివాస్, అయ్యోరీ యానయ్య, దిడ్డి లక్ష్మీనారాయణ, సున్నం ఆనందం, వెంగల బుచ్చిరెడ్డి, అచ్చ వెంకన్న, చెట్టుపల్లి ముకుందం, బరపటి ముక్కెర నరసయ్య మరియు సెంటర్ ఇంచార్జి లు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపురం బిఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షునిగా ఎస్ కేహాఫీజ్



**గణపురం, నవంబర్ 11(జనం సాక్షి):** భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రామారెడ్డి ఆదేశాలతో మంగళవారం గణపురం పట్టణ అధ్యక్షునిగా ఎస్.కె హఫీజ్, ప్రధాన కార్యదర్శిగా వల్లేపు జైపాల్, ఉపాధ్యక్షులుగా తరాల చక్రిని ఎన్నుకున్నట్లు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కొండాపురం మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి,కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,సీనియర్ నాయకులు గంజి జన్నయ్య, పాశికంటి రామకృష్ణ, తంగళ్లపెల్లి వెంకన్న,గాజర్ల చింటూ గౌడ్,మామిండ్ల సాంబయ్య, ఎండి ఇమ్రాన్, మార్క సాయి గౌడ్, వడ్ల యాదగిరి,ఎండి వాజిత్,జయపాల్,జగదీష్,చక్రి,అభి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా హై అలర్ట్



**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 11(జనం సాక్షి):** కేంద్ర హెూం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. ఈ క్రమంలో మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రద్దీ ప్రాంతాలైన రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ మరియు నెహ్రూ సెంటర్ పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్ బృందం సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఏమైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, శాంతి భద్రతలు కాపాడడం పోలీసు విభాగం ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు.

ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్సై అరుణ్ కుమార్, టౌన్ ఎస్సై అలీం, సిబ్బంది మరియు బాంబ్ స్క్వాడ్ సభ్యులు కానిస్టేబుల్ రామయ్య, యాకయ్య, మురళీ, డాగ్ హ్యాండ్లర్ లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం- పడకేసిన గ్రామ పరిపాలన



**నెరడిగొండ నవంబర్11(జనంసాక్షి):** మండలంలోని కుంటాల కే గ్రామంలో పరిపాలనా నిర్లక్ష్యం ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. గ్రామ పరిపాలనాధికారి (సెక్రటరీ) లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. గ్రామంలోని డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. అధికారుల నిర్లక్ష్యంతో దీనివల్ల గ్రామ ప్రజలు వివిధ రకాల రోగాలతో బాధపడుతున్నారని స్థానికులు తెలిపారు. గ్రామంలో చెత్త కుప్పలను తరలించేందుకు ఉపయోగించే ట్రాక్టర్ చెడిపోయి నెలల తరబడి మూలన పడి ఉందని,దాన్ని మరమ్మత్తుచేయకపోవడంతో చెత్త నిర్వహణ పూర్తిగా నిలిచిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎంపీడీవో తక్షణ చర్యలు తీసుకొని గ్రామ సెక్రటరీని నియమించి,డ్రైనేజ్ చెత్త సమస్యలను పరిష్కరించాలన్నారు.

# వ్యాసరచన పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థిని

### అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు



**చెన్నారావుపేట, నవంబర్ 11(జనం సాక్షి):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశం పై వ్యాసరచన పోటీల్లో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ద్రాక్షాయని జిల్లా ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ద్రాక్షాయని, గైడ్ టీచర్ సుందర్ లను జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ఇతర అధికారులు అభినందించారు. చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని చిలపాక ద్రాక్షాయని తెలంగాణ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్, టి–సాట్ ఆధ్వర్యంలో మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో "ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వలన లాభమా? నష్టమా?" అనే అంశంపై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిప్రథమ బహుమతిని సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. గైడ్ టీచరుగా ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గజవెల్లి సుందర్ వ్యవహరించారు. టీజీ హెచ్ఎంఏ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, సుధాకర్ రావు నేతృత్వంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై లోతైన అవగాహన పెంచుకోవడం అవసరమని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై సమగ్ర అవగాహన పెంపొందించు కోవాలన్నారు. డిజిటల్ విద్యను ఉపయోగించుకోవాలనిఇటువంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విజేతగా నిలిచిన విద్యార్థిని ద్రాక్షాయని ,గైడ్ టీచర్ సుందర్ లను అభినందించారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ సాధించి విజేతగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి, సిఎంఓ డాక్టర్ కట్ల శ్రీనివాస్, తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్‌వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎస్.రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎల్. సుధాకర్ రావు, డిసిఇబి కార్యదర్శి గారె కృష్ణమూర్తి, శంభునిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జిహెచ్ఎం అసోసియేషన్ నాయకులు , పట్టాభి, ఉప్పరపల్లి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్ తహసిల్దార్ చే 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 11 (జనం సాక్షి)** కిలా వరంగల్ రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఎండి ఇక్బాల్ కెసిఆర్ కాలనీవాసుల అభ్యర్థన మేరకు 2026 నూతన సంవత్సర ఉర్దూ క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయ సిబ్బందితోపాటు కేసి ఆర్ (కొమురయ్య పటేల్ చిన్నమ్మ రెసిడెన్షియల్ కాలనీ) వాసుల జిల్లా అధ్యక్షుడు ఎండి గౌస్ ఖాన్, కమిటీ సభ్యులు గయాసుద్దీన్, ఆస్మా, వర్జానా తదితరులు పాల్గొన్నారు. ఎండి గౌస్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ మురళీధర్ రావు దంపతుల ఆశీస్సులతో తమ కాలనీ సమస్యలు నూతన సంవత్సరంలో ఏ ఆటంకాలు లేకుండా పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తపరిచారు.

## కాళేశ్వరంలో వీఐపీల పూజలు

**కాళేశ్వరం , నవంబర్ 12 , ( జనం సాక్షి)** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వరం ముక్తీశ్వర స్వామిని మంగళవారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభం, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అమ్మ వారికి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు అధికా రులకు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రా లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, ఆలయ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రిని కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 11 ( జనం సాక్షి ) :** బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గుండె విజయరామారావు మోకాళ్ళ చికిత్స చేసుకొని గత కొన్ని రోజులు గా హైదరాబాద్ లో వారి నివాసం లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న చిల్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ మంగళవారం రోజున బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు డాక్టర్ గుండె విజయరామారావు ని మర్యాద పూర్వకంగాకలిసి ఆరోగ్యపరిస్తితి అడిగితెలుసుకున్నా రు. ఈకార్యక్రమంలో జనగామ బిజెపి సీనియర్ నాయ కులు అంకుగారి శశిధర్ రెడ్డి,బిజెపి చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్, దూల్మిట్ట మండ ల అధ్యక్షుడు యాదగిరి,మద్దూర్ బీజేపీమండలఅధ్య క్షుడు మోకు ఉదయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ మీడియా జిల్లా కన్వీనర్ గా సృజన్



**భూపాలపల్లి, నవంబర్ 11 (జనం సాక్షి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మీడియా జిల్లా కన్వీనర్ గా పుల్ల సృజన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటేశ్వర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సృజన్ మాట్లాడు తూ.... జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న కార్యక్రమాలను జర్నలిస్టులకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ అప్రమత్తం చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మీడియా సెల్ జిల్లా కన్వీనర్ గా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులకు సృజన్ కృతజ్ఞతలు తెలిపారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 11, (జనంసాక్షి)వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లోని కలెక్టర్ కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులతో కలిసి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2025 సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో "వయోవృద్ధులు ప్రపంచ కార్యాచరణను నడిపించే మార్గదర్శకులు: మన ఆంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" నినాదంతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన వారోత్సవాల ప్రారంభం, 13న ఆటపాటలు, వినోద కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరాలు, 15న వయోవృద్ధుల హక్కులపై అవగాహన ర్యాలీ, 17న జిల్లాస్థాయిలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామస్థాయిలో సర్పంచ్, ఇతర ప్రతినిధుల అవగాహన కార్యక్రమాలు, 19న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు ందని తెలిపారు. వృద్ధులు తమ పోషణ, ఇతర ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 14567 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన వారోత్సవాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వృద్ధులు పాల్గొన్నారు.

# అజ్ఞాన చీకటిలో విజ్ఞానజ్యోతి మౌలానా

## ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్



నడికూడ, నవంబర్ 11 (జనం సాక్షి):హనుమకొండ జిల్లా నడికుడ మండలం లోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున జాతీయ విద్యా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశాన్ని విద్యావంతుల దేశంగా మార్చడానికి ఎన్నో ప్రముఖ విద్యాలయాలను నెలకొల్పిన భారత విద్యా వ్యవస్థ సృష్టికర్త విద్యా వైతాళికుడు దేశ ప్రథమ విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. ప్రపంచంలో అణుబాంబు లాంటి శక్తివంత ఆయుధం ఏదైనా ఉందంటే అది కేవలం విద్య మాత్రమేనని, భారత దేశాన్ని విద్యా దేశంగా మార్చడానికి ఎన్నో విశ్వవిద్యాలయాలు నెలకొల్పిన మహానుభావుడు మౌలానా కలాం ఆజాద్ అని అన్నారు. స్వాతంత్ర్య అనంతరం తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు విశిష్ట సేవలు అందించిన వ్యక్తిని అతని సంస్కరణలు నేటికీ దేశానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కుమార్, పుల్లూరి రామకృష్ణ నిడిగొండ అక్షయ పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



మల్హర్,నవంబర్11(జనంసాక్షి)మండల లోని కొయ్యూరు గ్రామం లో జాతీయ మాలమహానాడు మలహర్ రావు మండల బాధ్యులు పసుల పోషయ్య ఆధ్వర్యంలో నవంబర్ 26న ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ యొక్క చలో ఢిల్లి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మాల మహానాడు మంథని నియోజక వర్గ ఇంచార్జి కందుల రాజన్న మాట్లాడుతూ నవంబర్ 26 న రాజ్యాంగం అమలైన రోజును పురస్కరించుకొని జాతీయమాల మహానాడు జాతీయ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ సభ హక్కుల గురించి సభ యొక్క ఉద్దేశమును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలని అన్నారు. అదే విధంగా వర్గీకరణ సవరించాలని జీవో 99 ద్వారా చేసిన రోస్టర్ పాయింట్ సవరించి 20వ రోస్టర్ లో మాలలకు రెండు పాయింట్లు కేటాయించాలని దీనికి అన్ని పార్టీలు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాల పోచమల్లయ్య,భూపాల్ పల్లి జిల్లా యువత అధ్యక్షులు సకినాల ప్రశాంత్, కాటారం మండల నాయకులు బోడ బాపు,మల్హర్ మండల నాయకులు గద్దం ముత్తయ్య,వళ్ళెంకుంట గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుల రవి ,వేల్పుల లచ్చయ్య, వేల్పుల పోచయ్య, నంది బాపు, బూపెల్లి వెంకటస్వామి,జక్కుల రమేష్,కాల్వ తిరుపతి,కొండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పింఛన్ హామీ అమలు చేయాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ



నిర్మల్ బ్యూరో,, నవంబర్ 11:(జనంసాక్షి)వృద్ధాప్య పింఛన్ పెంపు హామీ అమలులో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలు నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వృద్ధాప్య పింఛన్‌ను 4,000కి పెంచుతామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదని రాష్ట్ర ఆప్ అధ్యక్షుడు డా. దిడ్డి సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పింఛన్ మొత్తాన్ని వెంటనే 4,000కి పెంచడం, కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేయాలని,ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో దీక్షలు, బహిరంగ సభలతో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్స్ కన్వీనర్ రామ గౌడ్, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్, సిహెచ్. వినోద్ కుమార్, బి. శ్రీనివాస్, అబ్దుల్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### ముగ్గురు స్వల్ప గాయాలు

నేరడిగొండ నవంబర్11(జనంసాక్షి):మండలంలోని దూద్గండి రోల్ మామడ గ్రామాల మధ్యలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం మంగళవారం రోజున ఉదయం నిర్మల్ వైపు నుండి అదిలాబాద్ వైపు వెళ్తున్న హెచ్‌పీ గ్యాస్ లారీని, బెంగళూరు నుండి కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి వెనుక నుండి బలంగా ఢీకొట్టింది.దీంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైపోయింది. అదృష్టవశాత్తు ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు సుదర్శన్ మధు మనీషా స్వల్ప గాయాలతో బయటపడ్డారు.గాయపడిన వారిని హైవే అంబులెన్స్ సిబ్బంది స్వామి నరేందర్ వెంటనే స్పందించి నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.లారీ వెనుకభాగంలో కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్టు స్థానిక పోలీసులు పేర్కొన్నారు



## ప్రజా పాలనలోనే రైతులకు భరోసా

### ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి



పరకాల, నవంబర్ 11 (జనం సాక్షి):గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రకటించి రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం రోజున పరకాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ప్రోత్సాహంతో అత్యధికంగా రైతులు వరి ధాన్యాన్ని సాగు చేస్తున్నారని తెలిపారు. రైతులు తాము పండించిన పంటను 17 తేమశాతానికి మించకుండా ప్రభుత్వం ద్వారా కేటాయించబడిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకున్నట్లయితే సన్న వడ్లకు 2389 తో పాటు 500 రూపాయల బోనస్ కలిపి 2889 రూపాయలు డైరెక్ట్ గా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందనీ అన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో విమల, ఏపీవో ఇందిర,సిఐ క్రాంతి కుమార్,ఏవో శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ మతిన్ సుల్తాన్, పిఏసిఎస్ సెక్రటరీ నాగరాజు, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బొమ్మకంటి రుద్రమదేవి, బుడిమే రాజయ్య, పెండ్యాల కుమారస్వామి, నల్లల కుమార్ స్వామి, మాజీ కౌన్సిలర్స్ ఏకు రాజు, నల్లెల్ల కుమారస్వామి, మార్క రఘుపతి, ఒంటేరు చిన్న సారయ్య, బండి సదానందం, మాజీ ఎంపిటిసిలు పర్నేం మల్లారెడ్డి, కొత్తపల్లి రవి, పరకాల మండల సమన్వయ కమిటీ సభ్యులు దుబాసి వెంకటస్వామి, ఒంటేరు రామ్మూర్తి, మడికొండ సంపత్, శ్రీను, నాయకులు దావు పరమేశ్వర్, మచ్చ సుమన్, ఎండి. అలీ, బొచ్చు భాస్కర్, చంద్రమౌళి, రాములు,రైతులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ట్రస్మ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 11(జనం సాక్షి):మహబూబాద్ జిల్లా యాజమాన్యం ట్రస్మ ఆధ్వర్యంలో జిల్లాలోని కృష్ణవేణి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలి భర్త అనారోగ్యపాలవడంతో వైద్యానికి ఖర్చు బాగా అవుతుందనీ గమనించిన ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి జిల్లా యాజమాన్యం దృష్టికి తెలియజేయగానే జిల్లా అధ్యక్షులు చిర్రా యకాంతం గౌడ్ ఆధ్వర్యంలో కృష్ణవేణి పాఠశాలలో సదరు మహిళా టీచర్ కు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ మన పాఠశాలలో పనిచేస్తున్న వారు అంటే మన కుటుంబ సభ్యులనీ,వారు దుఃఖంలో ఉన్నప్పుడు మన సహాయం చేయకుండా ఎలా ఉండగలమని, అందుకనే వెంటనే స్పందించి అందరి యాజమాన్యాల సహకారంతో ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు తప్పకుండా ఎవరైనా ఆపదలో ఉన్నవారికి ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సెక్రటరీ అప్పారావు, ట్రెజరర్ నరేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్, మండల్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, ప్రవేటు పాఠశాల కరస్పాండెంట్ లు భూపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, సాబీర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత గాలికుంటు టీకా వితరణ శిబిరాన్ని తనిఖీ చేసిన జిల్లా పశు వైద్యాధికారి డా. కిరణ్ కుమార్



పెద్దవంగర నవంబర్ 11(జనం సాక్షి )జిల్లా వ్యాప్తంగా గత నెల 15వ తేదీ నుండి , అన్ని రకాల పశువులలో చేపడుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం మండలంలో బొమ్మకల్ గ్రామం నెహ్రూ తండా లో జరుగుతున్న గాలికుంటు టీకాల శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పశువులకు అన్నిటికీ టీకాలు వేయాలని సూచిస్తూ, అదేవిధంగా రైతులు ప్రతి ఒక్కరు కూడా టీకాలు వేయించుకొని ఉత్తమ పశువులకు గాలికుంటు వ్యాధి నుండి కాపాడుకోవాలని, వ్యాధి సోకడం వల్ల వచ్చే ఇబ్బందులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి రాజశేఖర్ పశు వైద్యాధికారి సంధ్య , అనిల్ , ఎండీ హసన్, కార్యాలయ సహాయకులు, జాటోతు నెహ్రూ నాయక్, దేవ , బానోతు బో జ్య , సోమని, రవి తదితర రైతులు పాల్గొన్నారు.

# మహా కవి అందెశ్రీ ఆశయాలను కొనసాగిద్దాం

## ప్రజా సంఘాల ఆద్వర్యంలో ప్రజా కవి అందెశ్రీ కి ఘన నివాళి

## ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 11 (జనం సాక్షి) :** ప్రజల విముక్తి కోసం, మానవీయ విలువల సమాజ నిర్మాణం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం రచించి పాడిన మహా కవి ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. వివిధ ప్రజా సంఘాల ఆద్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ నందు మంగళవారం ప్రజా కవి అందెశ్రీ నివాళి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పసితనంలోనే పశువుల కాపరిగా ఎన్నో కష్టాలు పడిన అందెశ్రీ తన కష్టాలతో పాటు, సమాజ కష్టాలపై నిరంతరం ఆలోచించిన అందెశ్రీ సహజ కవిగా, ప్రజా కవిగా ఎన్నో గీతాలను వ్రాసి పాడి ప్రజలను చైతన్యం చేసిన ఘనత వారికి దక్కింది. ప్రాంతీయ రాజకీయ దోపిడీలో ఆగమవుతున్న తెలంగాణ విముక్తి కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో తను వ్రాసి పాడిన జయ జయహే తెలంగాణ పాట ద్వారా యావత్ తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి నింపారని అన్నారు.అకాల మరణం చెందిన అందెశ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సాయిని నరేందర్, అమరేందర్, కొండి కృష్ణ గౌడ్, మామిడి రాఖీ, జెబి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్‌షాప్‌లో

## ఎడ్ల రామ్‌కు ఉత్తమ ప్రసంగ అవార్డ్




**మల్హార్, నవంబర్ 11(జనం సాక్షి)**హైదరాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్ఫూర్తి బ్యాచ్ (255) 40 రోజుల ఆన్ లైన్ శిక్షణ తో పాటు ,రెండు రోజులపాటు శనివారం, ఆదివారం మోటివేషనల్ ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించారు. మండలం లోని కొయ్యూరు గ్రామవాసి ఎడ్ల రామ్ చురుకుగా పాల్గొని, తన అసాధారణ ప్రదర్శనతో ఉత్తమ ప్రసంగ ప్రదర్శన అవార్డ్, ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ సర్టిఫికెట్‌ను ప్రముఖ టాలీవుడ్ నటుడు, నేషనల్ ట్రైనర్, ప్రొడ్యూసర్ కె.వి. ప్రదీప్ చేతుల మీదుగా, అవార్డు ను ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ కె. మాధవి,నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గవర్నింగ్ బాడీ సభ్యుడు శ్యామ్ రథోడ్, అలాగే ఈ బ్యాచ్ ఇంచార్జి వాడేకార్ లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ఉచితంగా వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్, లీడర్‌షిప్ వంటి అంశాలపై శిక్షణ అందిస్తూ, వెలికి తీయడంలో ముందంజలో ఉంది.ఈ సందర్భంగా ఎడ్ల రామ్ మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ద్వారా నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణగా అందించి, సమాజ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ అందించనున్నాను అని తెలిపారు.30 మంది ట్రైనర్లలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్‌నేషనల్ గవర్నింగ్ బాడీ సభ్యులు, పాల్గొన్న ట్రైనర్లు రామ్ ను అభినందించారు.

# వ్యవసాయ రైతు కూలీల ఆధ్వర్యంలో నిరవధిక, 'దీక్ష భగ్నం,'



**కాటారం, నవంబర్ 11 ( కాటారం)**సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాదేవపూర్, పలిమల, మహా ముత్తారం, మల్హార్ మండలాలలో ప్రజాసంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కోసం 500 కోట్ల రూపాయల నిధులను సమకూర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తూ మంగళవారం కాటారం మండల కేంద్రమైన గారేపల్లి చౌరస్తాలో నిరవధిక నిరాహార దీక్షకు పూనుకుంది. కాగా కొద్దిసేపట్లోనే పోలీసులు రంగ ప్రవేశం చేసి, నిరాహార దీక్ష చేస్తున్న ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఐదు మండలాలలో దశాబ్దాలుగా అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని, పాలకులు నిర్లక్ష్య వైఖరి వల్ల అభివృద్ధికి ఆమడ దూరంలో ప్రజల పరిస్థితి ఉందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి, పరిశ్రమలు, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాలు, మినీ స్టేడియం, డిజిటల్ లైబ్రరీ, రోడ్ల పునరుద్ధరణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కాటారం లో ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారి 353 సి రోడ్లు రైలు పట్టాలుగా మారాయని వారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రహదారులు అధ్వానంగా ఉన్నప్పటికీ మండలంలోని మేడిపల్లి వద్ద ఏర్పాటుచేసిన టోల్గేట్ ద్వారా వాహనదారుల నుంచి వేలాది రూపాయలను అన్యాయంగా వసూలు చేస్తుందని , వెంటనే రోడ్లను మరమ్మతు చేపట్టే వరకు టోల్గేట్ వసూళ్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, డిఎస్పి, బీసీ, ఎస్టీ, డి.ఎస్.పి, టిడిపి, టిఆర్ఎస్ పార్టీలు మద్దతు ఇచ్చాయని శ్రీకాంత్ తెలిపారు. పోలీసులు దీక్షను భగ్నం చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని వారు ఖండించారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోతే మంత్రి ఇల్లు ముట్టడికి సిద్ధమవుతామని, భవిష్యత్తు కార్యాచరణ చేపడతామని అన్నారు.

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వంగల లక్ష్మి ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్య నవీన్, యంగ్ ఉమెన్స్ జిల్లా కన్వీనర్ బందు సుజాత, కో కన్వీనర్ బుర్ర స్వాతి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆత్కూరు శ్రీధర్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు బుర్ర శృతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మిద్ద చింత గ్రామ సమస్యలు పరిష్కరించాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ




**కడెం: నవంబర్ 11(జనం సాక్షి)**కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మిద్ద చింత గ్రామంలో రోడ్డు కరెంటు తదితర సమస్యలు పరిష్కరించాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో మంగళవారం రోజున నిర్వహించారు. భవిష్యత్తు కార్యక్రమాలు నిర్ణయించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ మాట్లాడుతూ... మిద్ద చింత గ్రామంలో గిరిజనులు గత 50 సంవత్సరాల నుండి జీవిస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారు. నేటికీ స్వాతంత్రం 80 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో ఇప్పటికీ గిరిజనులు గూడు లేని రోడ్డు సౌకర్యం లేని కరెంటు లేని సమస్యలు గిరిజనులను ఎక్కిరిస్తూనే ఉన్నాయానీ ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారు సీట్ల కోసం ఓట్లు వేయించుకుంటున్నారు తప్ప సమస్య పరిష్కరించే అధికారులు లేరన్నారు. ఈ గ్రామానికి వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలు బంద్ అవుతాయి వాగులు వంకలు అరచేతిలో ప్రాణాన్ని నిమ్మలంగా పెట్టుకొని వాగులు దాటి రావలసిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. ఈ గ్రామంలో ఆదివాసి గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు, కరెంటు, రోడ్లు, డ్రైనేజీలతో పాటు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాన్ని ప్రభుత్వ యంత్రాంగం, పాలకులు సందర్శించి సమస్యలన్నిటిని పరిష్కరించాలనీ లేనియెడల భవిష్యత్తులో గిరిజనులతోటి దశల వారి గా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు దుర్గం లింగన్న, గ్రామ అధ్యక్షుడు ఆత్రం మాణిక్యరావు, సోయం భగవంతు రావు, దుందిరావు, మర్సు కోలా మూతిరాం, భీమ్రావు, లింగు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న నలుగురు అరెస్టు



**ఆత్మకూర్, నవంబర్ 11 (జనంసాక్షి):**ఆత్మకూరు మండలంలోని గుడెప్పాడ్ గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు స్థానిక సీఐ తెలిపిన వివరాల ప్రకారం గుడెప్పాడ్ గ్రామంలోని వంగర రాజీవ్ నివాసంలో లో పేకాట ఆడుతున్న పక్క సమాచారం మేరకే ఆత్మకూరు పోలీసులు రైడింగ్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వీరిలో అంబటి రాజు ( 26), కందకట్ల అశోక్ ( 55), బలభద్ర చిరంజీవి ( 36), ఎండి హుస్సేన్ ( 42 )ఈ నలుగురు వ్యక్తులను తోపాటు 8, 160 రూపాయల నగదును 53 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు వీరిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఆత్మకూరు సిఐ సంతోష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన పేకాటను ఎవరైనా నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సిఐ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

**దిగ్విజయంగా యూనిటీ మార్చ్**

**ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, నవంబర్ 11(జనంసాక్షి) :** నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ వరంగల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సర్దార్ వల్లభాయ్పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025" అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఈ రోజు ములుగు జిల్లా కేంద్రం లో నిర్వహించు కోవడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, డివైఎస్ఓ సర్దార్ సింగ్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నామినేటెడ్ సభ్యులు రమేష్ మరియు హరీష్, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి

# మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

సేవ చేశారని వారి సేవలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని విద్యకు ప్రాముఖ్యత ఇచ్చి 17 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు నిర్బంధ విద్య చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో రామిరెడ్డి మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారు కులమతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా తన ఆలోచనలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లి విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండేలా సంస్కరణ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు .ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి గ్రామాల నా అబ్దుల్ కలాం ఆజాద్ గారు చేసిన సంస్కరణలు మనం ఈరోజు అనుభవిస్తున్నామని ఒకప్పుడు పలక బలపం పట్టి చదివిన ప్రతి విద్యార్థిని విద్యవంతులుగా చూడగలిగా కానీ ప్రస్తుతం టెక్నాలజీ డెవలప్మెంట్ డిజిటల్ డాష్ బోర్డుపై విద్యాభజన చేయుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఒ నీరజ, డిబిసిడిఓ పుష్పలత, జెడి హార్టికల్చర్ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, మరియు సంబంధిత జిల్లా అధికారులు కలెక్టర్ వి ఉద సెక్షన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయాలి

42% రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో పెట్టకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి బీసీ రిజర్వేషన్ల మీద మాట్లాడకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల రిజర్వేషన్ల పట్ల నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డి కరేషన్లో బీసీ బడ్జెట్లో ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి, రెండు వేల కోట్లు మాత్రమే చేశారని మండిపడ్డారు. ఇంతవరకు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా మోసం చేసిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు, సివిల్ కాంట్రాక్టర్లు , సీఎం ఫేసీలో కూడా బీసీలకు ప్రాధాన్యతను కల్పించడం లేదని ప్రశ్నించారు. బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ మూడు పార్టీలు బీసీల రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం లేకుండా కుట్ర పన్నుతున్నాయని మండిపడ్డారు. జస్టిస్ ఈశ్వరయ్య,రిటైడ్ ఐఏఎస్ టి చిరంజీవులు, డా: విశారదన్ మహారాజ్ ఆధ్వర్యం లో జరుగబోయే కామారెడ్డి ఆక్రోశ సభకు ఆత్మకుర్ మండలం వ్యాప్తంగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు ఎస్.కె సలీం పాషా, సయ్యద్ ఆఫ్రిడ్, ఎస్డి చేరు హలి వహీద్ పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**దస్తూరాబాద్, నవంబర్ 11 (జనంసాక్షి):** స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం సీఐ అజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి, సీడీ ఫైల్స్ ని, చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలన చేశారు. నేరాలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోక అదాలత్ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులను తక్షణమే స్పష్టంగా క్లియర్ చేయవలసిందిగా కోరారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు ఉన్నవారికి సమాచారం అందించి వెంటనే క్లియర్ చేయాల్సిందిగా తెలిపారు. అంతేకాకుండా నారిశక్తిలో మహిళ కానిస్టేబుల్లు ప్రజలతో ఎలా మాట్లాడాలి, ఎలా ప్రవర్తించాలని అని సూచించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సాయికుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు



**నెక్కొండ, నవంబర్ 11 (జనంసాక్షి) :** నెక్కొండ మండలంలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో విశ్రాంత ఉద్యోగుల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.శరత్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, సాయి వైశాలి న్యూట్రిషన్ ప్రతినిధులు సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 28 మందికి కంటి పరీక్షలు జరిపి, 12 మందిని శస్త్రచికిత్సకు అర్హులుగా గుర్తించారు. న్యూట్రిషన్ నిర్వాహకురాలు జోష్ణ మాట్లాడుతూ ం "వయోవృద్ధులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించాలి" అని సూచించారు. కంటి టెక్నీషియన్లు నవీన్, హరి నాయక్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బాధ్యులు గటిక మల్లయ్య (రిటైర్డ్ ఉపాధ్యాయుడు) పర్యవేక్షించారు)

# తెరుచుకున్న దుబ్బ తండా అంగన్వాడీ కేంద్రం

- **విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి...**
- **ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ**
- **'జనం సాక్షి' కథనానికి స్పందన**



చెన్నారావుపేట, నవంబర్ 11 (జనం సాక్షి): మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామ శివారులోని దుబ్బ తండాలో ఉన్న అంగన్వాడి కేంద్రం మంగళవారం తెరుచుకుంది. మంగళవారం 'జనం సాక్షి' దినపత్రికలో దుబ్బ తండ అంగన్వాడి కేంద్రం తెరిచేదెప్పుడో...! అని వచ్చిన కథనానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ స్పందించారు. వెంటనే అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అంగన్వాడి టీచర్ భారతికి సూచించారు. ప్రతిరోజు గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులకు విధిగా పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రం పెంకుటిల్లును అద్దెకు తీసుకొని నడిపిస్తున్నారని పెంకుటిల్లు శిథిలావస్థకు చేరిందని దీనిని తండాలో వేరే చోటికి మార్చాలని అంగన్వాడీ టీచర్ కు సూచించినట్లు తెలిపారు.

# కొత్తకొండ వీరభద్రస్వామి జాతర టెండర్లు ఖరారు



**భీమదేవరపల్లి, నవంబర్ 11 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రసిద్ధ కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో 2026 సంవత్సర జాతర సందర్భంగా వివిధ హక్కులకు సంబంధించిన టెండర్లను బహిరంగ వేలాల ద్వారా ఖరారు చేశారు. ఈ వేలంలో అనేక వ్యాపారస్తులు పాల్గొని హక్కులను సాధించారు. వాటిలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు రూ. 12,33,000లకు కేశెట్టి వంశీకృష్ణకు, గుమ్మడికాయలు, కోరమీసాలు అమ్ముకునే హక్కు రూ. 10,01,000లకు అదే వంశీకృష్ణకు, పచ్చి కొబ్బరి ముక్కలు సేకరించే హక్కు రూ. 3,50,000లకు పి. మణిదీప్‌కు, తలనీలాలు సేకరించే హక్కు రూ. 17,000లకు కె. కొమురయ్యకు, పార్కింగ్ నడిపే హక్కు రూ. 61,000లకు జోడు ముంతల రమేష్‌కు, బియ్యం-బట్టలు-చీరలు సేకరించే హక్కు రూ. 4,72,000లకు వి. పరశురామ్ గౌడ్‌కు, పుట్నాలు-పేలాలు సేకరించే హక్కు రూ. 16,500లకు ఎర్రంశెట్టి ఉపేందర్‌కు వర్తించాయి. అలాగే వ్యయపరమైన టెండర్లలో రంగులు-సున్నాలు రూ. 1,26,000లకు కొయ్యడ మహేష్, లైటింగ్ రూ. 1,10,000లకు ఎల్. అరవింద్, టెంట్ సామాగ్రి రూ. 1,19,000లకు ఆర్. రాజేందర్ గౌడ్‌కే దక్కాయి. ఈసారి గత జాతరతో పోలిస్తే రూ. 6.05 లక్షల అదనపు ఆదాయం నమోదైందని ఆలయ ఈవో పి. కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ డి.అనిల్, పిడిశెట్టి కనకయ్య, మాడిశెట్టి కుమారస్వామి,కంకల సమ్మయ్య,కంకల సదానందం,పూదరి రవీందర్ గౌడ్,గాజుల సతీష్,కొక్కరకొండ రాజు,యాటపోలు శ్రీనివాస్,బుర్ర సమ్మయ్య,చెంగల కొమరయ్య,గూగులోత్ లక్ష్మణ్ నాయక్, కొంగోండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. అలయ ప్రధానార్చకులు రాంబాబు,ఉప ప్రధానార్చకులు రాజయ్య,అర్చకులు శ్రీకాంత్,నందనం, సందీప్ తదితర సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలో బుస్‌బస్!

**భయాందోళనకు గురైన వైద్య సిబ్బంది, రోగులు...**



**చెన్నారావుపేట, నవంబర్ 11 (జనం సాక్షి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి పాము వచ్చిన సంఘటన మంగళ వారం చోటుచేసు కుంది. రోజువారి మాదిరిగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ, సిహెచ్ ఓ భద్రయ్య, సూపర్వైజర్ రామేలు, అటెండర్ బుజ్జమలు మంగళవారం ఉదయమే విధులకు వచ్చారు. తాళం తీసి లోపలికి వెళ్లి తమ విధులను నిర్వర్తిస్తున్నారు. సిహెచ్ఓ భద్రయ్య కూర్చునే గదిలో బీరువా పై పాము (జెరుగొడ్డు) బుసలు కొడుతూ కనిపించింది. దీంతో వైద్య సిబ్బంది, వైద్యం కోసం వచ్చిన రోగులు పామును చూసి భయాందోళనతో బయటికి పరుగులు పెట్టారు. అనంతరం వైద్యం కోసం వచ్చిన ఓ వ్యక్తి కర్ర సహాయంతో పామును చంపి బయట పడవేశాడు. దీంతో వైద్య సిబ్బంది, రోగులు ఊపిరి పీల్చుకొని లోనికి వెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం మూలంగానే పాము లోపలికి వచ్చిందని గతంలో కూడా చాలాసార్లు పాములు లోపలికి వచ్చాయని వైద్యం కోసం వచ్చిన రోగులు ఆరోపించారు. ఇప్పటికైనా ఆసుపత్రి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రం చేయించాలని కోరారు.